TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com అనునిత్యం అక్షరసత్యం

సంపుటి: 03 సంచిక: 30 గురువారం 17 ఏప్రిల్ 2025 ఎడిటర్: సీతార్ల సురేష్ పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

# యావత్ పోలీసు సిబ్బందికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**జనం వెలుగు, హైదరాబాద్:–** అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్–2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచింది. టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ



విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# వరి ఉత్పత్తిలో తెలంగాణ టాప్

## 50 లక్షల టన్నుల బియ్యం మిగులు

**జనం వెలుగు హైదరాబాద్, ఏప్రిల్ 16:–** ఈ ఏడాది దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది ఒక రికార్డు అని ఆయన తెలిపారు. ఈ ఘనతకు రైతుల కృషి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, ప్రకృతి సహకారం, కొత్త వరి రకాలు అందుబాటులో ఉండటం కారణమని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం, కేంద్ర నిల్వల కోసం 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించిన తర్వాత కూడా, రాష్ట్రంలో ఇంకా 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిగులు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ మిగులు ధాన్యాన్ని మార్కెట్ చేయడానికి అన్వేషణలో భాగంగా,



ఆగ్నేయ ఆసియాలోని ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడానికి ఆ దేశ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటీయు–1010 మరియు ఐఆర్–64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని, వీటికి ఫిలిప్పీన్స్‌లో అధిక డిమాండ్ ఉందని ఆయన తెలిపారు.వరి సాగులో ఇటీవల రైతులు ఆదరిస్తున్న నేరుగా విత్తే పద్ధతి, రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం, తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఆధునిక బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని, ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్‌గా గుర్తించి చర్యలు తీసుకుంటే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతిదారులకు సరఫరా చేస్తే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## మినీ ట్యాంక్బండ్ సుందరీకరణ పనులకు శంఖుస్థాపన



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువును సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో మినీ ట్యాంక్ బండు సుందరీకరణకు బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పనులకు శం ఖుస్థాపన చేశాడు. నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ రాజా గౌడ్, ఆర్మూర్ ఏఎంసీ చై ర్మన్ సాయి బాబా గౌడ్, మున్సిపల్ కమీషనర్ రాజు, మాజి డీసీసీబీ డై రెక్టర్ వాసు, తథితర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణి



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో బుధవారం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర పర్యా టక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణి చేశాడు. ఆర్మూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని సుమారు 450 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణి చేశాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడు, ఆర్మూర్ నియోజక వర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, డిసిసిబి డైరెక్టర్ వాసు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**జనం వెలుగు ఆర్మూర్:–** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ధనలక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరడం జరిగింది. ఆర్మూర్ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డికి విన్నవించగా సిఎం సహాయ నిధి ద్వారా 2,50,000 రూపాయల ఎల్ఓసిని కుటుంబ సభ్యులకు మచ్చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ జితేందర్ రెడ్డి అందించడం జరిగింది. ఎల్ఓసిని ఇప్పించిన వినయ్ రెడ్డికి ఆమె కుటుంబీకులు దన్యవాదాలను తెలియ జేయడం జరిగింది.

## దుబ్బాక ఎంఎల్ఏ ప్రభాకర్ రెడ్డిపై బాల్కొండ పిఎస్ లో ఫిర్యాదు



**జనం వెలుగు బాల్కొండ:–** కాంగ్రెసు ఎంఎల్ఏలను కొనుగోలు చేసి, కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూల్చాలని యత్నించిన దుబ్బాక ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడు బాల్కొండ పోలీసులకు పిర్యా దు చేశాడు. కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూల్చాలని పారిశ్రామిక వేత్తలను, బిల్డర్లను గుర్తించి చట్ట ప్రకారం శిక్షిం చాలని పిర్యాదులో ఆయన పేర్కొన్నాడు.ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నాడు.